W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక


ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

21-7-2025



## బోనాల జాతరలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

యూసుఫ్ గూడ లక్ష్మీనర్సింహనగర్ లోని పోచమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మ వారిని దర్శించుకొని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలను సుఖశాంతులతో చల్లగా చూడాలని అమ్మ వారిని ప్రార్థించిన రాష్ట్ర రెవున్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొనడం జరిగింది.



06

## స్థానిక పీఠంపై పోటాపోటీ

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు కసరత్తు ముమ్మరం చేస్తున్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకంగా ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వేడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం షరతులు, పార్టీల వ్యూహాత్మక ముందస్తు ప్రణాళికలు, అధికారులు చేపడుతున్న శిక్షణ వంటి ప్రధాన అంశాలు ఈ ఎన్నికలను మరింత ఆసక్తికరంగా, వ్యూహాత్మకంగా మలుస్తున్నాయి.




03

## లోన్ యాప్‌ల దుర్మార్గానికి మరోప్రాణం బలి

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలో ఓ యువకుడి ప్రాణం తీసిన లోన్ యాప్ నిర్వాహకుల ఆగడాలు తీవ్రంగా కలచివేస్తున్నాయి. డిజిటల్ లోన్ యాప్ పేరుతో సాగుతున్న రాక్షస రీతుల వత్తిడి మరో అమాయకుని జీవితాన్ని నాశనం చేసింది. తుంబూరు గ్రామానికి చెందిన ముత్యాల హరీష్ అనే యువకుడు, ఈ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు.



06

# ఊరు అంటే కల్మషం లేనిది

### కానీ ఇప్పుడు ఇగోలతో ఊళ్ళు మారిపోతున్నాయి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



గ్రామాల్లోని యువత ముఖ్యంగా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పి పిలుపునిచ్చారు. గ్రామాలలో గతంలో అందరూ సమిష్టిగా రచ్చబండ వద్ద కూర్చొని, తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించుకునేవాళ్ళని, కానీ గ్రామాల్లో నేడు ఆ పరిస్థితులు లేవని, ఇగోలు ఇతరత్రా కారణాలవల్ల గ్రామాల్లో పరిస్థితులు మారిపోయాయని ఎస్పీ వ్యాఖ్యానించారు. కానీ గ్రామస్థాయిలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు, గ్రామ స్థాయిలోనే పరిష్క రించుకోవాలని, పరిస్థితి చేయి దాటి పోలీస్ స్టేషన్ వరకు వచ్చినా, ముందుగా కౌన్సిలింగ్‌తో పోలీసు వ్యవస్థ చెక్కపెడుతుందని, వీలుకాని పక్షంలోనే కేసులు నమోదు చేస్తామని, సాధ్య మైనం తవరకు కేసులు నమోదు కాకుండా చూసు కోవాలని ఎస్పీ గ్రామస్తులకు పిలుపు నిచ్చారు.

భద్రాద్రి కొత్తగూడెం, మహా

# అటవీ అధికారులపై దాడులకు చట్ట ప్రకారం చర్యలు

## జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్





**ఖమ్మం, మహా:** అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ శనివారం తెలిపారు. ఖమ్మం అటవీ డివిజన్, కారేపల్లి ఫారెస్ట్ రేంజ్, తాళ్లగూడెం సెక్షన్, ఊట్కూరు నార్త్ బీట్ చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోని 50 హెక్టార్లకు పైగా అటవీ భూమిలో 2020-21 సంవత్సరంలో అటవీ శాఖచే 59.54 లక్షల వ్యయంతో మొక్కలు నాటించడం జరిగిందని అటవీ అధికారి అన్నారు.ఎర్రబొడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన వ్యక్తులు, ఇట్టి ప్రదేశంలో ఏపుగా పెరిగిన 33848 చెట్లను ధ్వంసం చేసి, 45.30 లక్షల రూపాయల మేర అటవీశాఖ కు నష్టం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయమై 2022-25 లో 40 మందికి పైగా నిందితులపై 8 పిఓఆర్ కేసులు బుక్ చేయడం జరిగినట్లు తెలిపారు.ఈ నెల 16న అటవీ ఆక్రమణల నిరోధానికి తాళ్లగూడెం మహిళా ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి డి. శిల్ప, బీఆర్. పురం ఫారెస్ట్ సెక్షన్ అధికారులు డి. చక్రవర్తి లు చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోకి వెళ్లగా ఆక్రమణదారులు కారం పొడి కళ్ళలో చల్లుతూ, రాళ్లు రువ్వుతూ, దూషణలు చేస్తూ అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఇట్టి ఘటనలో పాల్గొని, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడి చేసిన 16 మంది నిందితులపై ఎఫ్ఐఆర్ నెం. 195/2025 ని నమోదు చేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. దీనితో పాటు 2775 మొక్కల ధ్వంసం, రూ. 3,91,275 ల నష్టం కలిగినందున అటవీ నేరం క్రింద పిఓఆర్ 10-7/2020, తేది. 17.7.2025 ను అటవీ శాఖచే నమోదు చేయడం జరిగిందన్నారు. అటవీ అధికారులు, ఆ రోజు సిబ్బంది పై దాడి జరగగా, కొన్ని పత్రికలలో గిరిజనులపై అటవీ అధికారులు దాడి చేసినట్లు ప్రచురించడం పూర్తిగా అవాస్తవమని జిల్లా అటవీ అధికారి అన్నారు. దాడికి గురయ్యిన అధికారి డి. చక్రవర్తి గిరిజన కమ్యూనిటీకి చెందినవారన్నారు. గిరిజనులపై అటవీ శాఖ దాడి చేసిందనే ఇలాంటి నకిలీ వార్తలను సహించేది లేదని జిల్లా అటవీ అధికారి అన్నారు. ఘటనలో పాల్గొన్న వారిలో మహిళలు కొద్ది మంది మాత్రమే ఉన్నట్లు, గిరిజనేతరులే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. అడవులు పర్యావరణ సమతుల్యత కాపాడతాయని, మానవాళికి ఎన్నో విధాలుగా అడవులు ఉపయోగపడతాయని, భూముల ఆక్రమణ చేయడం, అటవీ అధికారులు, సిబ్బంది పై దాడి చేయరాదని, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అటవీ అధికారి పేర్కొన్నారు.

# కూసుమంచి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో రాజకీయ పరిణామాలు ఊహించని మలుపు తిరిగాయి. అతి త్వరలో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామంలోని సుమారు 30 కుటుంబాలు పార్టీకి గుడ్‌బై చెబుతూ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారందరికి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో మునిగేపల్లి గ్రామం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టక పోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజా సంక్షేమాభివృద్ధికి పథకాలను అమలు చేయడంతో అకర్షితులై కాంగ్రెస్ లో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, రామ శ్రీను ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సైదులు అధ్యక్షతన ఈ కుటుంబాలు అధికారికంగా పార్టీలో చేరగా, స్థానిక నాయకులు రామ నాగేశ్వరరావు, రామ వీరభద్రం, అప్పగాన్ని రామ్మూర్తి, గుగ్గిళ్ళ మోహన్, బొందయ్య, పాల్గొన్నారు.

# పివైఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి




**ఖమ్మం సిటీ, మహా:** లిజూలై 27 న హైదరాబాద్ విద్యానగర్ మార్క్స్ భవన్ లో జరిగే ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని యువతకు పి.వై.ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ కౌన్సిల్ కి ప్రధాన వక్తగా కేంద్ర సమాచార మాజీ కమీషనర్ మాడభూషి శ్రీధర్మ పి వై ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం హన్వేష్ ప్రస్తుత రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కెఎస్ ప్రదీప్ వి అజయ్ హాజరవుతారని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో డ్రగ్స్, గంజాయి సేవిస్తూ తమ జీవితాలను కోల్పోతున్నారని, ప్రభుత్వం పట్టీ పట్టనట్లు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల భరత్, ఉపాధ్యక్షుడు సిహెచ్ ధరణ్ కృష్ణ, కోశాధికారి తోట రమేష్ నాయకులు ఇస్లావత్ రమేష్,గోడ్డెటి అశోక్ పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ఐక్యతకు కృషి చేస్తా



**చంద్రుగొండ, మహా:** మున్నూరు కాపుల ఐక్యతకు మున్నూరు కాపు బిడ్డగా కృషి చేస్తానని, అదేవిధంగా చంద్రుగొండ మండల బిడ్డగా చంద్రుగొండలో గ్రంధాలయ భవన నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ నూతన చైర్మన్ పసుపులేటి వీరబాబు హామీ ఇచ్చారు. మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాల చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం , జిల్లా కో- కన్వీనర్ లంక నరసింహారావు, మండల అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య, ప్రధాన కార్యదర్శి వెలగల మధు, అంచ కృష్ణ, కూసాల లక్ష్మీపతి,పులి సత్యం, శెట్టిపల్లి కృష్ణయ్య, యాసం కాశీ విశ్వనాథ్, రామ్ శెట్టి వెంకటేశ్వర్లు, ఆకుల శ్రీనివాసరావు, సుంకర రామారావు, భోగి కృష్ణ, అంచ యాకయ్య, గాదె రామకృష్ణ, చలవాది రామారావు, రంగిశెట్టి నరేష్, పసుపులేటి రాము, గోరంట్ల శ్రీను, కొండారపు నరేష్, చల్ల మల్లయ్య, ఆదిమల్ల రమేష్, పసుపులేటి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జీళ్ల చెరువు గ్రామ కమిటీ ఎన్నిక

**కూసుమంచి, జులై 20, మహా:** కూసుమంచి మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యం లో జీళ్ళచెరువు నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా పొట్టపింజర పుల్లయ్య, ఉపాధ్యక్షుడిగా గోపి సాయి, ప్రధాన కార్యదర్శిగా గుద్దటి భీష్మ, అధికార ప్రతినిధిగా కత్తి రాహుల్, ప్రచార కార్యదర్శిగా గుగ్గిల ఉదయ్, గౌరవ అధ్యక్షులుగా గోపి హరినాథ్, చిన్నపొంగు వెంకన్న, గౌరవ సలహాదారులు కత్తి గోపయ్య, కార్యవర్గ సభ్యులుగా చెరుకుపల్లి గురు, జిన్ని వీరబాబు,గంట ప్రభాకర్, గోపి మధు, నందిపాటి వినయ్, గోపి రాజీవ్, కత్తి శ్రీనాథ్, కత్తి రాకేష్, బొడ్డు ఉపేందర్, కొండా ఉదయ్ కుమార్ ఎన్నుకున్నారు.





# కమిషన్ల కోసం కక్కుర్తి

**మధిర, మహా:** మధిర పట్టణంలో భారీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. పట్టణ అభివృద్ధికి కీలకంగా భావిస్తూ రూ.128 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు, ఆరంభానికే విమర్శల పాలు అవుతోంది. పనుల నాణ్యతపై అభ్యంతరాలు, ప్రణాళికల లోపం, సిమెంట్ రోడ్ల విధ్వంసం వంటి అంశాలపై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదివారం పట్టణంలో జరిగిన డ్రైనేజీ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పనుల పురోగతిపై మాట్లాడుతూ, “ఈ ప్రాజెక్టు పేరు చెప్పి మధిర పట్టణంలో అమలు చేస్తున్న తవ్వకాలు ప్రజలను నరకయాతనకు గురిచేస్తున్నాయి. కమిషన్ల కోసం నాసిరకం పైపులను వాడుతున్నారని స్పష్టంగా కనిపిస్తోంది.

# ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి




**కారేపల్లి, మహా :** ఖమ్మం జిల్లాలో ఐటిడిఏ లేక గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందటం లేదని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ లు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం లో సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఏన్కూరు కేంద్రంగా ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి బాటలు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏళ్ల తరబడి సేద్యం చేస్తున్న పోడుకు ప్రభుత్వం హక్కులు కల్పించకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు పోడు సాగు చేస్తున్న వారందరికీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కులు లేక పోడు దారులకు, ఫారెస్ట్ అధికారులకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని, వాటిని నివారించాలని కోరారు. మాణిక్యారం- ఎర్రబోడు ప్రాంతంలో పోడు దారులపై పెట్టిన కేసులు ఎత్తి వేయ్యాలని, అటవీశాఖ అధికారుల హామీ ఇచ్చినట్లు ప్లాంటేషన్ పోడుకు ప్రత్యామ్నాయ పోడు ను చూపటం ద్వారా వివాదానికి తెరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కరపటి సీతారాములు కిన్నెర రామచంద్రయ్య, బండ్ల జోగయ్య, ఎల్లెబోయిన రాఘవులు, ఎరిపోతు భద్రయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య, కుర్సం శీను, కల్తి భద్రయ్య, కరపటి సీతమ్మ, చరప వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణతో తగ్గిన ప్రమాదాలు



**మహా భద్రాచలం:** భద్రాచలం ట్రాఫిక్ ఎస్ ఐ తిరుపతి ఆధ్వర్యంలో నిత్యం పలు కూడళ్లలో ట్రాఫిక్ నిబంధనలు గురించి వాహన చోదకులకు అవగాహన కలిగిస్తున్నారు. హెల్మెట్ ఆవశ్యకత, మద్యం సేవించి వాహనాలు నడిపితే కలిగే నష్టాలు గురించి తెలియపర్చడమే కాకుండా, పలువురుపై చర్యలు తీసుకుంటున్నారు. దీంతో పట్టణంలో ప్రమాదాల సంఖ్య తగ్గింది. మైనర్లకు వాహనాలు ఇస్తే... పేరెంట్స్ ను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. నిత్యం ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ ఉండటంతో సిటీలో ట్రాఫిక్ జాం సమస్యలు లేకుండా పోయాయి.

# భద్రాద్రి రామాలయం పేరుతో వసూళ్లు

**మహా భద్రాచలం:** విశాఖపట్నం బీచ్ రోడ్ లో గల అయోధ్య మోడల్ టెంపుల్ లో ఈ నెల 29 న శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నామని, కళ్యాణం నిర్వహించడానికి భద్రాచలం దేవస్థానం నుండి ఆస్థాన పండితులు వస్తున్నారని, కళ్యాణం జరిపించుకోవడానికి టికెట్ ఖరీదు రు. 2,999 అంటూ ఒక వీడియో సోషల్ మీడియా లో హల్చల్ చేస్తుంది. ఈ వీడియో పై భద్రాచలం రామాలయం అధికారులు స్పందించారు. విశాఖపట్నం బీచ్ రోడ్ ఆలయంలో నిర్వహించే స్వామివారి కళ్యాణానికి, భద్రాచలం దేవస్థానంకు ఎటువంటి సంభందం లేదని, భద్రాద్రి ఆలయం నుండి ఆస్థాన పండితులు ఎవరు వెళ్లడం లేదని ప్రకటించారు. భద్రాద్రి రామాలయం అధికారులు అనుమతి లేకుండా... భద్రాద్రి పేరుతో వసూళ్లకు పాల్పడటాన్ని తీవ్రంగా పరిగణించారు. ఇలా భద్రాద్రి ఆలయం పేరు వాడుకుని వసూళ్లు చేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసలు అక్కడ జరిగే కళ్యాణానికి, భద్రాద్రికి సంభందం లేదని, భక్తులు ఇటువంటి ప్రకటనలు చూసి మోసపోవద్దని తెలిపారు.

# స్థానిక ఎన్నికలలో విజయం సాధించాలి

**నేలకొండపల్లి, జూలై 20 మహా :** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రతీ స్థానం విజయం సాధించేలా కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు, మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో 40 మందికి రూ.11 లక్షల విలువైన సీయంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో 18 ఎంపీటీసీలు, 32 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని అన్నారు. నాయకులు గ్రామాలలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని -సూచించారు. సీఎంఆర్ఎఫ్ కోసం గతంలో ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో ప్రతీ రెండు, మూడు నెలలకొకసారి చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు.

# కమ్యూనిజం అజేయం... అజరామరం


## యువతే రాజకీయ భవిష్యత్‌కు పునాది

## బలమైన నిర్మాణమే లక్ష్యంగా కార్యచరణ




**మధిర, మహా:** సమాజంలో ఆర్థిక అసమానతలు వర్గాలు ఉన్నంతవరకు కమ్యూనిస్టుల పోరాటం కొనసాగుతుందని, ఎవరు -వద్దనుకుంటే ఆగేదికాదని, కమ్యూనిజం.. అజేయం అజరామరం అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. కమ్యూనిస్టుల అవసరం పెరుగుతున్న నేపథ్యంలోనే బీజేపీ మొదలైన మత శక్తులు కమ్యూనిస్టులను లేకుండా చేస్తామని ప్రగల్భాలు -పలుకుతున్నాయన్నారు. ఆదివారం మదిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్హాల్లోని పోటు ప్రసాద్నగర్లో భారతకమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఖమ్మం జిల్లా 23వ మహాసభలు రెండవ రోజు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ... సమాజంలో -మార్పు అనివార్యం అని మార్క్స్ చెప్పినట్లుగా పెట్టుబడిదారి సమాజంలో అవినితి పెరిగినప్పుడు ఆ సమాజం పతనం అవుతుందని, ఇప్పుడు దేశంలో అదే పరిస్థితి నెలకొందని ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు సానుకుల పవనాలు విస్తున్నాయని, గత -ఎన్నికలలో 0.5శాతం ఓట్లు సాధించిన కమ్యూనిస్టు పార్టీ శ్రీలంకలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశంలో బీజేపీ తన విధానలతో -నిరంకుశపాలనకు దారి తీస్తుందని హేమంత్రావు ఆరోపించారు. ఆపరేషన్ కగర్ పేరుతో మావోయిస్టుల ఏరివేతతో అమాయిక ఆదివాసులను హతమారుస్తున్నారని, భవిష్యత్తులో అర్బన్ నక్సలిజం పేరుతో కమ్యూనిస్టులను, ప్రశ్నించే వారిని హతమార్చేప్రమాదం ఉందని హెచ్చరించారు. మైనార్టీలే టార్గెట్గా బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పుడు ఎన్నికల కమిషన్ను తన జేబు -సంస్థగా మార్చుకొని, విపక్ష ఓటర్లను తొలగించే పనిలో ఉందన్నారు. ఎన్నికల వ్యవస్థకే ముప్పు తెచ్చే ప్రయత్నంలో ఉందన్నారు. మీడియాను నియంత్రిచండంతో పాటు సోషల్మీడియా ద్వారా అభద్దాల ప్రచారాలతో వాస్తవాలను మరుగున పెడుతుందని హేమంత్రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు విషయంలో నిర్ణయం తీసుకోవటంలో జాప్యం చేస్తుందన్నారు. విధాననిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తుందన్నారు. కాంగ్రెస్ గెలుపుకోసం కీలకంగా -వ్యహరించిన సిపిఐ విషయంలో మిత్ర ధర్మాన్ని పాటించాలని కోరారు. దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న యువత నిరాశలో ఉందని, వారిని ప్రజా ఉద్యమాలవైపు ఆకర్షించాలని హేమంత్రావు పిలుపునిచ్చారు. సమాజమార్పు యువతతోనే సాధ్యం అని యువత రాజకీయ భవిష్యత్తు పూనాది అని, ఆయన తెలిపారు. పార్టీ ప్రజా సంఘాల నిర్మానం అత్యంత ఆలస్యం అని ప్రజా సంఘాల -నిర్మాణంపై దృష్టి సారించాలని కోరారు.

# లోన్ యాప్‌ల దుర్మార్గానికి మరోప్రాణం బలి




**సత్తుపల్లి, మహా:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలో ఓ యువకుడి ప్రాణం తీసిన లోన్ యాప్ నిర్వాహకుల ఆగడాలు తీవ్రంగా కలచివేస్తున్నాయి. డిజిటల్ లోన్ యాప్ పేరుతో సాగుతున్న రాక్షస రీతుల వత్తిడి మరో అమాయకుని జీవితాన్ని నాశనం చేసింది. తుంబూరు గ్రామానికి చెందిన ముత్యాల హరీష్ అనే యువకుడు, ఈ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. అప్పు తీసుకున్న కొద్ది రోజులకే భారీ వడ్డీలు, అసభ్య దూషణలు, కుటుంబ సభ్యులకు అవమానకర సందేశాలు పంపించడం వంటి కిరాతక చర్యలతో అతనిని మానసికంగా కుంగదీశారు. హరీష్ కొన్ని రోజుల క్రితం ఓ డిజిటల్ లోన్ యాప్ ద్వారా రూ.5,400 అప్పుగా పొందాడు. అయితే ఈ యాప్ నిర్వాహకులు పదిరోజుల్లోనే ఆ మొత్తాన్ని దాదాపు రెట్టింపు చేస్తూ రూ.9,000 కట్టాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ను హరీష్ వద్దనుకోగా, ఫోన్లో అసభ్య పదజాలంతో దూషించడం మొదలైంది. అతని ఫోటోలను మార్ఫింగ్ చేసి, అసభ్యంగా మార్చి అతడి స్నేహితులు, బంధువులకు పంపించడం వంటివి చేశారు. ఈ అప్రతిష్ట భరించలేని స్థితిలో హరీష్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ వేధింపులను తట్టుకోలేక వేంసూరు మండలం దుద్దిపూడి గ్రామ సమీపంలో పురుగుల మందు తాగిన హరీష్‌ను స్థానికులు వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ పరిస్థితి విషమంగా మారడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. హరీష్ మరణ వార్త గ్రామాన్ని విషాదంలో ముంచేసింది. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు, హరీష్‌ను ఈ దుస్థితికి నెట్టిన యాప్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ధోని నాయక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం విజయవంతం

## సింగరేణి కాలరీస్ సహకారంతో పాలంపల్లిలో మెడికల్ క్యాంపు ఏర్పాటు

## వైద్య శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు





**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని సింగరేణి ప్రభావిత ప్రాంతం పోలంపల్లి గ్రామ పంచాయతీలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి (పిఎస్ఆర్) యూత్ ఆధ్వర్యంలో,సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామమైన పోలంపల్లిలో సింగరేణి సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సంస్థ సహకారంతో ఇప్పటికే అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ పీఎస్ఆర్ యూత్ మండల అధ్యక్షుడు,యువ నాయకుడు జర్పుల ధోనీ నాయక్ పట్టుదలతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. పొలంపల్లి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత గంజాయి,డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరం ఉండి ధోనినాయక్ ను ఆదర్శంగా తీసుకుని, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలు,సూచనలు పొందారు. సమస్యలు గుర్తించబడిన వారికి ఉచితంగా ఔషధాలు పంపిణీ చేశారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సింగరేణి యాజమాన్యానికి, ఏర్పాటు చేయించిన ధోని నాయక్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు దారావత్ భద్రునాయక్, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు,డాక్టర్ నరసింహారావు,స్టాఫ్ నర్స్ కవిత, ఫార్మసిస్ట్ సలీం,యువజన నాయకులు జర్పుల రాజ్ కుమార్, వినోద్, రాజేందర్, వినాయక్, భద్రాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ తరువాతనే ఎన్నికలు నిర్వహించాలి



**నేలకొండపల్లి, జూలై 20 మహా :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన బాబు డిమాండ్ చేశారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు....బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లో ఎట్టి పరిస్థితులలో రాజీ పడేది లేదని అన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29 న నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో జిల్లా స్థాయి విస్తృత సమావేశం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా నూతన కమిటిని ఏర్పాటు చేయనున్నట్లుతెలిపారు. అదే విధంగా తెలంగాణ సాధన ఉద్యమకారులకు 250 గజాల స్థలం, రూ. 25 వేలు పెన్షన్ ను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. వారికి తామర పత్రాలను అందించాలని కోరారు. వారి కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు, బెల్లంకొండ నాగేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో యువతకు అవగాహన



**బోనకల్, మహా:** లక్ష్మీపురం గ్రామంలో ఎఫర్ట్ , ఉయ్ లీడ్ సంస్థల ఆధ్వర్యంలో యువత కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామస్థాయి యువతలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉయ్ లీడ్ రాష్ట్ర కోఆర్డినేటర్ అంబేద్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “చదువు మాత్రమే కాకుండా, యువత జీవన నైపుణ్యాలు (లైఫ్ స్కిల్స్), ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కోర్సులు నేర్చుకోవాలి. తద్వారా జీవితంలో త్వరగా స్థిరపడే అవకాశం కలుగుతుంది,” అని సూచించారు. యువత జెండర్ ఈక్వాలిటీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, సంస్థల ప్రతినిధులైన కరుణ, మర్రి కర్ణం, విజయ్ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం జ్ఞానం, స్ఫూర్తిని అందించినదిగా గ్రామస్థాయి యువత అభిప్రాయపడ్డారు.

# భట్టి పర్యటన విజయవంతం చేయండి



**చింతకాని,మహా:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్,ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చింతకాని మండలంలో పర్యటనలో భాగంగా ఉదయం 11 గంటలకు గాంధీనగర్ గ్రామంలో నూతనంగా 20 లక్షల రూపాయలతో నిర్మించిన పంచాయతీ ఆఫీస్ ను ప్రారంభించనున్నారు. అనంతరం దళిత బంధు (సెకండ్ విడత ప్రొసీడింగ్స్ లెటర్స్ అందుకున్న లబ్ధిదారులకి) చింతకాని మండల కేంద్రంలోని రైతు వేదిక నందు 12:00 గంటలకు లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ అందజేయనున్నారు. కావున మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్చార్జిలు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుఅంబటి వెంకటేశ్వరరావు కోరారు.

# నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు

**ఖమ్మం, మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాతబస్తీ అలియాబాద్ మేకలబండ నల్లపోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆషాఢ మాసం బోనాల జాతర సందర్భంగా ఆదివారం ఎంపీ రవిచంద్ర నల్లపోచమ్మ తల్లిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి ఎంపీ రవిచంద్రతో పాటు కూసం శ్రీనివాస్,మోహన్ రెడ్డిలను కండువాలతో సత్కరించి,ఆశీర్వచనాలు పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. నల్లపోచమ్మ తల్లి ఆలయ సందర్శనకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రను మున్నూరుకాపు ప్రముఖులు తూడి ప్రవీణ్ కుమార్,పొన్న వెంకటరమణ తదితర ప్రముఖులు సాదర స్వాగతం పలికారు.



# మహిళలకు ఆర్థిక అండగా నిలుస్తున్న తెలంగాణ సర్కార్

**చింతకాని,మహా:** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సేర్ప్) వివిధ పథకా లను అమలు చేస్తుంది స్వయం సహాయక సంఘాల ( ఎస్ హెచ్ జీలు) లో సభ్యులైన వారికి చేయూతనిస్తుంది.. చాలా సంఘాలు మహిళలు ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారు ఇటీవలే సర్కార్ స్వయం సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసింది. వివిధ కారణాలతో మృతి చెందిన సంఘాల్లోని సభ్యులకు లోను బీమా, ప్రమాద బీమా, మంజూరు చేస్తుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకలను ప్రవేశపెట్టింది ప్రభుత్వం అన్ని పథకాల మహిళల పేరు మీదనే అమలు చేస్తూ , మహిళలకు లక్షల కోట్ల వడ్డీ లేని రుణాలు అంది స్తూనది మహిళల ఆర్థిక అభివృద్ధికి స్త్రీ టీ సెంటర్లు, (పి)జిరాక్స్ సెంటర్లో , ఆర్టిసి అద్దె బస్సులు వివిధ రకాల లను మహిళ సంఘాలకు అందజేస్తున్నారు... అలాగే చింతకాని మం డలంలోని చిన్నమండవ గ్రామంలో ఇసుక ర్యాంపుల్లోని మహిళా సం ఘాలకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఆదాయం కాపాడుతూ ఇసుక అక్రమ రవాణా కి అడ్డుకట్ట వేశారు .

# డ్రంకన్ అండ్ డ్రైవ్ పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**ఖమ్మం క్రైమ్, మహా:** ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 44 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 6 కార్లు, 2 ఆటోలు, 36 ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రెండు నెంబర్ ప్లేట్ లేని బైక్స్, రెండు సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేయడం జరిగిందని అన్నారు. కావున వాహనాలు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్ కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు.

మహా పత్రిక
ANN తెలుగు

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ఖమ్మం, మహా:** నేడు సోమవారం రోజున (జూలై–21) బోనాలు పండుగ పురస్కరించుకుని ప్రభుత్వ సెలవు సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం తెలిపారు. కావున జూలై 21న సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించుట లేదని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, కలెక్టరేట్ కు ప్రజలు ఎవ్వరు రావద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్



**ఖమ్మం, మహా:** సిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్ సహాయ కార్యదర్శిగా జమ్ముల జితేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు మదిరలో జరిగిన 23వ మహాసభలు ఆదివారం సాయంత్రం ముగిశాయి మహాసభలలో 91 మందితో కౌన్సిల్ ను 29 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో సాంప్రదాయ కమ్యూనిస్టు కుటుంబం లో జన్మించారు విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ లో పనిచేసిన సురేష్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న సురేష్ 23వ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికయ్యారు సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జితేందర్ రెడ్డి చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో జన్మించారు విద్యార్థి యువజన ఉద్యమాలలో పనిచేసిన ఆయన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంలో సుదీర్ఘకాలం జిల్లా రాష్ట్ర బాధ్యతలను నిర్వర్తించారు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పనిచేస్తున్నారు, వీరిద్దరు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు భాగం హేమంతరావు మహమ్మద్ మౌలానా తదితరులు నూతన నాయకత్వాన్ని అభినందించారు.

## సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 20 (మహా):** సోమవారం బోనాలు పండుగ ప్రభుత్వ సెలవు ఉన్నందున ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

## వంగవీడులో గంగాలమ్మ తల్లి బోనాల జాతం



**మధిర, మహా:** మధిర మండలంలోని వంగవీడు గ్రామంలో గంగాలమ్మ తల్లి బోనాల జాతర ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామానికి మంచివానలు పడాలని, పంటలు బాగా పండాలని ప్రార్థించారు.

## జాతీయ స్థాయి పురస్కారంతో గౌరవాభిషేకం

**ఖమ్మం అర్బన్,మహా:** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మంగళగూడెం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు, కవి, రచయిత శ్రీ పంజాల ఐలయ్య గారు జాతీయ స్థాయి "భారత్ విభూషణ్" పురస్కారానికి ఎంపికై, ఆదివారం ఘనంగా సత్కరించబడ్డారు. ఈ అవార్డు ప్రదానోత్సవం కరీంనగర్ ఫిలిం భవన్‌లో శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక, శ్రీ గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరాగ్యం ప్రభాకర్ రావు, డాక్టర్ గీతారెడ్డి, ప్రముఖ రచయిత గోపాలరావు, డాక్టర్ దూడ పాక శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్యకు బంగారు పతకం, ప్రశంసా పత్రంతోపాటు "భారత్ విభూషణ్" పురస్కారాన్ని అందజేశారు. ఐలయ్య సాహిత్య సేవలకు, విద్యా రంగంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించిందని నిర్వాహకులు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఐలయ్య గారిని ప్రత్యేకంగా అభినందించారు.



# గిరిజన సంస్కృతి పరిరక్షణ చర్యలు భేష్



**మహా భద్రాచలం:** అత్యధిక శాతం గిరిజనులు నివసించే భద్రాద్రి జిల్లాలో గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ, అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తూ, సాంకేతిక పరంగా అభివృద్ధి చెందడాన్ని పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ ఆహ్వానం మేరకు రావడం జరిగిందని ప్రిన్సిపాల్ ఇన్వెస్ట్ గ్రేటర్ ఆఫ్ ద ఫోజ్ ప్రాజెక్ట్, ఐఐటి బాంబే ప్రొఫెసర్ కన్నన్ మౌదగలయ అన్నారు. ఆదివారం నాడు భద్రాచలం ఐ టి డి ఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి పథకాలు సంక్షేమ పథకాల పరిశీలనలో భాగంగా వైటిసి మరియు ట్రైబల్ మ్యూజియంను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామీణ సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకొని, జిల్లాలోని వివిధ సమస్యలకు సంబంధించి ఓపెన్ సోర్స్ జియో స్పెషల్ టెక్నాలజీ ద్వారా విద్యార్థులు అధికారులు భాగస్వాములుగా పాల్గొని మన జిల్లా సమస్యలను లోకల్ స్థాయిలో పరిష్కరించే విధంగా కృషి చేసినందుకు, గిరిజనులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధంగా వారికి సూచనలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా శ్రమించినందుకు ఓపెన్ సోర్స్ జిఐఎస్ కోహర్ట్ అవార్డులను జిల్లా కలెక్టర్కు అందించడం జరిగిందని, దానిలో భాగంగా జిల్లాలో కలెక్టర్ ప్రజలకు సూచించిన ఆదాయ మార్గాలకు సంబంధించిన అంశాలను పరిశీలించడానికి రావడం జరిగిందని అన్నారు. అలాగే అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు తెలిసే విధంగా మ్యూజియం రూపకల్పన చేసి పాత తరం వస్తువులు ఆభరణాలు మరియు వారి జీవన విధానాల పెయింటింగ్ చిత్రాలను కళ్ళకు కట్టినట్లు అమర్చడం చాలా బాగుందని అందుకు ఐటీడీఏ పీవోను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, ఆర్ ఐ నరసింహారావు, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఏ జి హెచ్ ఎస్ రొంపేడ్ పాఠశాలలకు సందర్శించిన ఇంటిలిజెన్స్ బృందం

**ఇల్లందు , మహా:** ఏ జి హెచ్ ఎస్ రొంపేడ్ పాఠశాలను ఇంటిలిజెన్స్ బృందం కృష్ణమూర్తి బృందం ఆదివారం సందర్శించారు తనిఖీలో భాగంగా పరిసరాలను పరిశీలన చేసారు. స్టాక్ సమస్యల రిజిస్టర్లను చూసారు . స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి ప్రొవిజన్స్ను క్షుణ్ణముగా పరిశీలించారు. కిచెన్ రూమ్ వంట సామాగ్రిని పరిశీలన చేసారు. పిల్లలకు నాణ్యత కలిగినటువంటి ఆహారం అందించాలి అని సలహాలు సూచనలు ఇచ్చినారు. గుణాత్మకమైన విద్యను అందించాలి అని తెలియప రిచినారు. ఈ కార్యక్రమంలో వారి వెనుకాల పాఠశాల హెచ్ఎం బి పద్మ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**ఇల్లందు ,మహా:** ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ఆదేశానుసారం పోలంపల్లి గ్రామ పంచాయతి లో ఆదివారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలంపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి వి.రవి కుమార్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రు, యూత్ నాయకులూ జర్పుల ధోని అబ్యర్ధన మేరకు గ్రామంలో వివిధ సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా వైద్య నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డా.జి.వి.నరసింహా రావు స్టాఫ్ నర్స్ బి.కవిత సలీం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాబురావుకి శ్రద్ధాంజలి ఘటించిన మడత వెంకట్ గౌడ్

**ఇల్లెందు , మహా:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు ఆదివారం మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనో నిబ్బరంగా ఉండి వారి కుటుంబానికి అండగా వుండాలని కోరారు. అదేవిధంగా బాబురావు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటాననీ బరోసా ఇచ్చారు.నాకు బాబురావు అన్న వెన్ను దన్నుగా నిలిచేవారనీ నాకు కొండంత అండగా నిలబడేవారనీ గుర్తు చేసుకున్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి



**ఇల్లెందు, మహా:** ఇల్లందు పట్టణంలోని ఎల్బీఎస్ నగర్ ప్రాంతానికి చెందిన మాజీ సింగరేణి కార్మికుడు ఆర్ బాబు రావు ఆదివారం మృతి చెందారు. ఇల్లందు ఐ ఎన్ టి ఎస్ సి కార్మిక సంఘంలో చురుకుగా గా పనిచేసేవాడు.భౌతి కగాయాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూలమాలవేసి పార్టీ జెండాను వారి మీద కప్పడం జరిగింది. వారికి ఘనమైన నివాళుల ర్పించడం జరిగింది. నాయకులు వారి కుటుంబ కుటుంబ సభ్యులను ఓదార్చి బాబురావు మన మధ్య లేకపోయినా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్. ఇమామ్, వచ్చా వెంకన్న, బీసీ నాయకులు శంకర్, గుండంపల్లి సతీష్, సరోజ, 19 వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న, కే లక్ష్మణరావు, ఇంకా ఇతరులు పాల్గొన్నారు.

# ఊరు అంటే కల్మషం లేనిది

## కానీ ఇప్పుడు ఇగోలతో ఊళ్ళు మారిపోతున్నాయి

## చదువుకున్న యువత ఊరు దాటి ఉన్నత విద్యనభ్యసించాలి





**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 20 (మహా):** ఊరు అంటే కల్మషం లేనిదని, కానీ ప్రస్తుతం ఇగోలతో ఊళ్ళలోని పరిస్థితులు మారిపోతున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు వ్యాఖ్యానించారు. ఆదివారం జూలూరుపాడు ప్రెస్ క్లబ్ (సీనియర్స్) ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆదివాసీ గ్రామమైన నల్లబండబోడు గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎస్పీ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో చదువుకున్న యువత ఉన్నత చదువుల కోసం ఊరు దాటి వెళ్ళాలని, పట్టణాలకు వెళ్ళి ఉన్నత విద్యను అభ్యసిస్తేనే భవిష్యత్తు మంచిగా ఉంటుందని ఎస్పి యువతకు పిలుపునిచ్చారు. గ్రామాల్లోని యువత ముఖ్యంగా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పి పిలుపునిచ్చారు. గ్రామాలలో గతంలో అందరూ సమిష్టిగా రచ్చబండ వద్ద కూర్చొని, తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించుకునేవాళ్ళని, కానీ గ్రామాల్లో నేడు ఆ పరిస్థితులు లేవని, ఇగోలు ఇతరత్రా కారణాలవల్ల గ్రామాల్లో పరిస్థితులు మారిపోయాయని ఎస్పీ వ్యాఖ్యానించారు. కానీ గ్రామస్థాయిలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు, గ్రామస్థాయిలోనే పరిష్కరించుకోవాలని, పరిస్థితి చేయి దాటి పోలీస్ స్టేషన్ వరకు వచ్చినా, ముందుగా కౌన్సిలింగ్ తో పోలీసు వ్యవస్థ చెక్కపెడు తుందని, వీలుకాని పక్షంలోనే కేసులు నమోదు చేస్తామని, సాధ్యమై నంతవరకు కేసులు నమోదు కాకుండా చూసుకోవాలని ఎస్పీ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇరుకు బాబురావు, డాక్టర్ రాజశేఖర్ అయ్యప్ప, డాక్టర్ స్రవంతి తదితరులు హెల్త్ క్యాంపులో వైద్య సేవలందించారు. కాకర్ల సంతాన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్ ఢిల్లీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఫార్మా సేవలందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ (సీనియర్స్) కొలిపాక చంద్రశేఖర్, సబ్బతి శివమూర్తి, బాపట్ల మురళి, సంగం నాగరాజు, గుండా సత్యనారాయణ, చాపల మడుగు నరసింహారావు, షేక్ బుడేన్ పాషా, తంబర్ల పుల్లారావు, ఎన్ దిలీప్ కుమార్, జశ్వంత్, ఉసికల రమేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. మారుమూల అటవీ గ్రామంలో ఉచిత వైద్యసేవ కార్యక్రమం నిర్వహించిన జూలూరుపాడు సీనియర్స్ ప్రెస్ క్లబ్ కమిటీని ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.

# స్థానిక పీఠంపై పోటాపోటీ

- గెలుపు గుర్రాల కోసం కసరత్తు
- గ్రామాల్లో వేడెక్కిన ఎన్నికల హడావుడి
- ఎన్నికల సామగ్రి సిద్ధం.. శిక్షణలో అధికారులు
- వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న ప్రధాన పార్టీలు

**ఖమ్మం, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు కసరత్తు ముమ్మరం చేస్తున్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకంగా ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వేడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం షరతులు, పార్టీల వ్యూహాత్మక ముందస్తు ప్రణాళికలు, అధికారులు చేపడుతున్న శిక్షణ వంటి ప్రధాన అంశాలు ఈ ఎన్నికలను మరింత ఆసక్తికరంగా, వ్యూహాత్మకంగా మలుస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్,బరిలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్న తీరు గ్రామస్థాయిలో ఎన్నికలను రాష్ట్ర రాజకీయాలకు ప్రతినిధిగా మార్చబోతోందనే సంకేతాలు అందిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు తుది దశకు చేరుకుంటున్న వేళ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటనలు చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పాల్గొనే పార్టీల జాబితాను విడుదల చేసిన ఈసీ, మొత్తం 11 గుర్తింపు పొందిన పార్టీలు, 68 రిజిస్టర్ అయినా గుర్తింపు పొందని పార్టీలు పోటీలో ఉంటాయని పేర్కొంది. ఇవి కాకుండా ఇండిపెండెంట్లు, గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు 36 ఫ్రీ సింబల్స్‌ను కేటాయించనున్నట్టు తెలిపింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని ఇప్పటికే రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాలకు పంపిణీ చేశారు. జిల్లా స్థాయిలో కొంత సామగ్రిని కొనుగోలు చేయాల్సిందిగా ఎన్నికల సంఘం సూచించింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేసి వాటి కొనుగోలు చేపట్టాలని పేర్కొంది. ఇక, పంచాయతీరాజ్ అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. టీ–పోల్ యాప్ వినియోగంపై కూడా ప్రతి మండలానికి శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. ఇదిలా ఉంటే.. ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నాయి. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ పోరులో ప్రత్యక్షంగా పాల్గొననున్నాయి. బీజేపీ గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పరిపాలనను ఎండగడుతూ ఎన్నికల రంగంలో తాము నిజమైన ప్రత్యామ్నాయమని ప్రజలకు చెప్తోంది. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటికే గ్రామ స్థాయిలో అభ్యర్థుల ఎంపిక, సమావేశాలతో పూర్తిగా నిమగ్నమైపోయింది. ప్రతి మండలానికి జిల్లా నాయకులను పంపించి, బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రజల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకతను పరిగణనలోకి తీసుకొని ప్రచార వ్యూహాలను రూపొందిస్తోంది. అదలా ఉండగా గ్రామ స్థాయిలో ఇప్పటికే హడావుడి మొదలైంది. ముఖ్యంగా ఎంపీటీసీ, సర్పంచ్ స్థాయిలో అభ్యర్థుల ఎంపిక కోసం పార్టీల్లోనే పోటీలు మొదలయ్యాయి. ఒకే అభ్యర్థిని నిలబెట్టేందుకు ఆశావహులంతా చర్చల గోలలో మునిగి పోయారు. అసంతృప్తులను శాంతపరిచి, బలమైన అభ్యర్థిని బరిలోకి దించే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎన్నికల తేదీ ప్రకటనకు ముందు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. అటుపై, ఈ నెలాఖరులోగా లేదా ఆగస్టు మొదటి వారం నాటికి ఎన్నికలు జరిగే అవకాశముందని వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పల్లె రాజకీయాలు వేడెక్కుతుండగా, ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలకు దిశానిర్దేశం చేసే అస్త్రంగా మారబోతున్నాయనడంలో సందేహం లేదు.



# బోనాల జాతరలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం, మహా:** యూసుఫ్ గూడ లక్ష్మీనర్సింహనగర్ లోని పోచమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మ వారిని దర్శించుకొని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలను సుఖశాంతులతో చల్లగా చూడాలని అమ్మ వారిని ప్రార్థించిన రాష్ట్ర రెవున్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఛైర్మెన్ మువ్వా విజయబాబు , మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తిరవి ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు వల్లల చిన్న శ్రీశైలం యాదవ్ , నవీన్ యాదవ్ తో కలిసి పాల్గొనడం జరిగింది.

